మంగళవారం 27 ఆగస్టు 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



దేవాలయాల అభివృద్ధికీ, బ్రాహ్మణ సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

4

# ఎన్ఐసీడీపీలో ఏపీకి చోటు!

## ఫలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి

- మూడు రాష్ట్రాల్లో 12 పారిశ్రామిక పార్కులు
- రూ.25వేల కోట్ల కేటాయింపులకు కేంద్రం సుముఖం?
- త్వరలో కేంద్ర కేబినెట్‌లో ప్రకటించే అవకాశం
- 1.5 ట్రిలియన్ల పెట్టుబడుల ఆకర్షణకు ఛాన్స్
- బిజినెస్ స్టాండర్డ్ అంచనా నివేదిక..

2 లో





## పెట్టుబడులు, పరిశ్రమలపై సీఎం చంద్రబాబు ఫోకస్

- సెప్టెంబర్ చివరికి టీడీఆర్ బాండ్ల నిగ్గు తేలుస్తాం
- మంత్రి నారాయణ స్పష్టీకరణ

- వివరాలు 5 లో..



## అన్న క్యాంటీన్‌కు సెల్‌కాన్ వితరణ

2 లో

## 'సినర్జిన్' మృతులకు రూ.1కోటి చొప్పున పరిహారం

- ప్రమాదంపై వైసీపీ నేతల రాజకీయం
- తక్షణమే స్పందించిన సీఎం చంద్రబాబు
- హుటాహుటీన వచ్చి బాధితులను ఓదార్చి, భరోసా ఇచ్చిన ముఖ్యమంత్రి
- మీడియాతో హోంమంత్రి అనిత

5 లో



## 1 నుండి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

- వీఆర్వో నుండి కలెక్టర్ వరకు అధికారులందరూ గ్రామాల్లోనే
- వైసీపీ పాలనలో ప్రతి గ్రామంలో భూ కబ్జాలే
- భూ సమస్యల పరిష్కారానికి ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి
- ప్రజలకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో వినతుల స్వీకరణ



3 లో

అంత్యక్రియలకు వెళ్లొస్తూ

## అనంత లోకాలకు!

రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి

- వివరాలు 4 లో..

వైసీపీకి ఏలూరు మేయర్

## రాజీనామా

నేడు టీడీపీలో చేరిక



3

# ఎన్ఐసీడీపీలో ఏపీకి చోటు!

## ఫలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి

అమరావతి (చైతన్య రథం): ఏపీ పునర్నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ఐదేళ్ల జగన్ విధ్వంస పాలనతో 30యేళ్లు వెనక్కిపోయిన రాష్ట్రాన్ని పునాదుల నుంచీ పునర్నిర్మిస్తానని ఎన్నికల సమయంలో ప్రకటించిన చంద్రబాబు -కర్తవ్య నిర్వహణలో ఆ దిశగా దూసుకుపోతున్నారు. అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలో ఎన్డీయే సర్కారు కొలువుదీరిన అనుకూల తరుణం కావడంతో.. రాష్ట్రాభివృద్ధికి తదనుగుణమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. పాలనా పగ్గాలు చేపట్టిన నెలలోనే రాష్ట్రాన్ని గాడినపెట్టిన సీఎం చంద్రబాబు.. కొద్దిరోజుల క్రితమే కీలకమైన ఢిల్లీ టూర్‌ను పూర్తి చేశారు. రాష్ట్ర పరిస్థితిని కేంద్రానికి నివేదించేందుకు వారంక్రితం మూడురోజులపాటు ఢిల్లీలో పర్యటించిన చంద్రబాబు.. ప్రధాని మోదీ సహా కీలక కేంద్ర మంత్రులను కలవడం తెలిసిందే. దాని ఫలితాలు అందే సూచనలు అప్పుడే రాష్ట్రానికి అందే సంకేతాలు కనిపిస్తున్నాయి. భవిష్యత్ ప్రగతిని దృష్టిలో పెట్టుకుని కేంద్రం ప్రతిష్ఠాత్మంగా రూపొందిస్తున్న నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎన్ఐసీడీపీ)లో ఏపీకి చోటు దక్కింది. భారత పరిశ్రమలపై దృష్టి సారించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 బడ్జెట్ ప్రసంగంలో నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద పన్నెండు కొత్త పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించడం తెలిసిందే. అలాగే, 100 నగరాల్లో లేదా సమీపంలో 'ప్లగ్ అండ్ ప్లే' పార్కులూ మంజూరు చేస్తామని సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలోనే ప్రకటించారు. ఆ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో ఆంధ్రప్రదేశ్, బీహార్, పంజాబ్ రాష్ట్రాలు చోటు దక్కింది. మూడు రాష్ట్రాల్లో 12 పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు త్వరలో రూ.25,000 కోట్ల ప్యాకేజీని కేంద్ర కేబినెట్ క్లియర్ చేయనుందంటూ ప్రముఖ పత్రిక బిజినెస్ స్టాండర్డ్ తాజాగా వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్, కేరళ రాష్ట్రాల్లో కొత్త 'పారిశ్రామిక నగరాల' ఏర్పాటుకూ కేంద్ర కేబినెట్ త్వరలో ఆమోదం తెలపనుంది. ఈ రాష్ట్రాలలో పారిశ్రామికవృద్ధి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.

భారతదేశం నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌తో ప్రతిష్టాత్మకమైన ప్రయాణాన్ని ప్రారంభించడం తెలిసిందే. 'స్మార్ట్ సిటీస్'గా పిలువబడే ఆధునిక పారిశ్రామిక నగరాలను సృష్టించడం, మౌలిక సదుపాయాల రంగాలలో



- మూడు రాష్ట్రాల్లో 12 పారిశ్రామిక పార్కులు
- రూ.25వేల కోట్ల కేటాయింపులకు కేంద్రం సుముఖం?
- త్వరలో కేంద్ర కేబినెట్‌లో ప్రకటించే అవకాశం
- 1.5 ట్రిలియన్ల పెట్టుబడుల ఆకర్షణకు ఛాన్స్
- బిజినెస్ స్టాండర్డ్ అంచనా నివేదిక..

అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏకీకృతం చేయడంపై కేంద్రం దృష్టి పెట్టింది. దేశంలోని వివిధ ప్రాంతాలలో విస్తరించి ఉన్న పారిశ్రామిక కారిడార్లకు ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలను అందించడం మరియు సమ్మిళితవృద్ధిని పెంపొందించడం ద్వారా ఆర్థిక, సామాజిక అభివృద్ధిని విప్లవాత్మకం చేయాలన్నది కేందం యోచన.

ఈ ప్రాతిపదికన -ఎన్ఐసీడీపీలో పార్కుల ఏర్పాటు ద్వారా రాబోయే రోజుల్లో ఆయా రాష్ట్రాలు రూ.1.5 ట్రిలియన్ల పెట్టుబడులను ఆకర్షించవచ్చని బిజినెస్ స్టాండర్డ్ అంచనా వేసింది. రాష్ట్రాల్లో పారిశ్రామికవృద్ధి, ఆర్థికాభివృద్ధిని గణనీయంగా పెంచేందుకు కేంద్ర నిర్ణయం తోడ్పడనుందన్నది యథార్థం. రెసిడెన్షియల్, కమర్షియల్ జోన్‌లతో కూడిన ప్రణాళికాబద్ధమైన ఇంటిగ్రేటెడ్ పారిశ్రామిక నగరాల ద్వారా విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, దేశీయ తయారీ రంగాన్ని మెరుగుపర్చటం, ఉపాధి కల్పనవంటి లక్ష్యాల సాధనకు తాజా పారిశ్రామిక పార్కులు ఇతోధిక పాత్ర పోషిస్తాయనడంలో సందేహం లేదు. గ్రేటర్ నోయిడాలోని ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్, గుజరాత్ ధొలేరాలోని ప్రత్యేక పెట్టుబడి ప్రాంతంవంటి విజయవంతమైన నమూనాల మాదిరిగా కేంద్రం ఆమోదించే పారిశ్రామిక పార్కులు అభివృద్ధి చెందే అవకాశముంది. కొత్తగా ఏర్పాటుచేసే పారిశ్రామిక హబ్‌లు-టెక్నికల్ టెక్స్‌టైల్స్,ఫ్యాబ్రికేషన్, ఎలక్ట్రిక్ వాహనాలు, ఏరో లాజిస్టిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, టూరిజంవంటి రంగాలపై దృష్టిసారిస్తాయి.మూడేళ్లలో పార్కులను అభివృద్ధి చేసేలా ప్రణాళిక సిద్ధమైంది. జాప్యాన్ని నివారించడానికి ఇప్పటికే పెద్దఅనుమతులు, భూసేకరణలు పూర్తయ్యాయి.

'వికాస్ భీ విరాసత్ భీ' అనే థీమ్‌ను రూపొందించి, ఆధునిక ఆర్థిక వృద్ధితో భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని సమగ్రపర్చడానికి గయా ఇండస్ట్రియల్ నోడ్ ఒక నమూనాగా ఉపయోగపడుతుందని బిజినెస్ స్టాండర్డ్ తన నివేదికలో పొందుపర్చింది. అమధ్య కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ ఒక ప్రకటన చేశారు.. 'దేశ జీడీపీ రెండింతలు పెరిగింది. విదేశీ మారక నిల్వలు రెండింతలు మించి పెరిగాయి. కరెంట్ ఖాతా లోటు గణనీయంగా తగ్గింది, మంచి ప్రభుత్వం భారీ మార్పును ఎలా చూపగలదో ప్రతిబింబించే అంశాలే ఇవి.ప్రధాని ప్రకటించినట్టుగా -2047నాటికి భారతదేశం 35ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా అవతరించనుంది. అందుకు అను గుణంగానే పారిశ్రామిక, వాణిజ్య ప్రణాళికలు రూపు దిద్దుకుంటున్నాయి' అని. ప్రతిష్టాత్మక ఎన్ఐసీడీపీని దృష్టిలో పెట్టుకునే పీయూష్ ఆ ప్రకటన చేశారు.

## రాష్ట్ర ప్రజలందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు


- హైందవమంటే మతం కాదు జీవన విధానం
- ప్రపంచానికి దిక్సూచిలా శ్రీకృష్ణుని భగవద్గీత నిలుస్తోంది
- మచిలీపట్నంలో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం (చైతన్యరథం): మనిషి ఎలా జీవించాలో, ఎలా నడచుకోవాలో భగవద్గీత ద్వారా ప్రపంచానికి చెప్పిన శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొనడం అత్యంత సంతోషంగా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు & ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలో బందరులోని కోదండ రామాలయం, జవ హర్‌పేట, గొడుగుపేట, రుద్రవరం పంచా యతీ ఆర్.గొల్లపాలెం, యాదర, 48వ డివిజన్ నిజాంపేటలో నిర్వహించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఎంపీ బాల శౌరితో కలిసి ఉత్సాహంగా కర్రసాములో



పాల్గొన్నారు. గోమాతకు పూజలు చేశారు. భగవద్గీత ద్వారా ప్రపంచానికి ఒక దిశా నిర్దేశం చేసిన గురువు శ్రీకృకష్ణుడు. సనా తన ధర్మాన్ని ఆధునిక సమాజానికి అంది స్తున్న మహా గొప్ప గ్రంథం భగవద్గీత. శ్రీకృష్ణుడు అందించిన భగవద్గీతను అంద రం ఆచరించడం ద్వారా మాత్రమే గౌర వించినట్లు అవుతుందన్నారు. శ్రీకృష్ణున్ని దైవంగా చూడడం కంటే.. సన్మార్గాన్ని బోధించే గురువుగా భావించాలన్నారు. మచిలీపట్నంలో కృష్ణాష్టమి వేడుకల నిర్వ హణ కోసం ప్రత్యేకంగా మండపం కావా లని యాదవ సోదరులు అనేక సంవత్సరా లుగా కోరుతున్నారని, దాన్ని సాకారం చేసి చూపిస్తానన్నారు. వచ్చే ఏడాది కృష్ణాష్టమి వేడుకలు కొత్త మండపంలో నిర్వహించు కుంటారని హామీఇచ్చారు.భగవద్గీత అంటే ఒక మతానికో, ప్రాంతానికో పరిమితం కాకూడదన్నారు. ఇప్పుడిప్పుడే ప్రపంచం కూడా భగవద్గీతను అర్థం చేసుకుని పాటి స్తోందన్నారు. శ్రీకృష్ణుడు చూపించిన మార్గంలో నడచుకోవడం ద్వారానే మనం శ్రీకృష్ణున్ని గౌరవించుకున్నట్లు అవుతుంద ని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

## అన్న క్యాంటీన్‌కు సెల్‌కాన్ వితరణ



హైదరాబాద్ (చైతన్య రథం): రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోన్న అన్న క్యాంటీన్లకు విరాళాలు అం దించేందుకు ప్రజలు, దాతలు విరివిగా ముందుకొస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వ్యాపారవేత్త, సెల్‌కాన్ సీఎండీ వై.గురుస్వామి నాయుడు రూ.26.25 లక్షలను విరాళంగా అందించారు. 31న తన జన్మ దినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తం గా ఉన్న 100 అన్నక్యాంటీన్లలో భోజనం ఖర్చును తాను భరిస్తానని ముఖ్యమంత్రిని గురుస్వామి కోరారు. వేల మంది కడుపు నింపుతున్న కార్యక్రమంలో తనవంతుగా విరాళం ఇచ్చినట్టు గురుస్వామి తెలిపారు. పేదలకు రూ.5లకే అన్నం పెట్టాలనే మంచి ఉద్దేశంతో ప్రారంభించిన అన్నక్యాంటీన్ల నిర్వహణలో భాగస్వాములయ్యేందుకు వివిధ వర్గాల ప్రజలు, వ్యాపారులు ముందుకు రావడం అభినందనీయమని సీఎం అన్నారు. ఈ సందర్భంగా గురుస్వామి నాయుడుని సీఎం చంద్రబాబు అభినందించారు. పేదల కడుపునింపే కార్యక్రమంలో భాగస్వాములయ్యేందుకు ఎవరైనా తమకు తోచిన స్థాయిలో విరాళం అందించవచ్చని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

చైతన్యరథం

# 1 నుండి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు



- వీఆర్వో నుండి కలెక్టర్ వరకు అధికారులందరూ గ్రామాల్లోనే
- వైసీపీ పాలనలో ప్రతి గ్రామంలో భూ కబ్జాలే
- భూ సమస్యల పరిష్కారానికి ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి
- ప్రజలకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో వినతుల స్వీకరణ



అమరావతి(చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా గ్రీవెన్స్‌కు వచ్చే ప్రజా వినతులపై సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్రకార్యాలయంలో శాసన మండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, తెలుగుయువత అధ్యక్షుడు శ్రీరాం చిన్నబాబులతో కలిసి సోమవారం గ్రీవెన్స్‌లో వినతి పత్రాలు స్వీకరించిన అనంతరం మీడియాతో మంత్రి మండిపల్లి మాట్లాడుతూ వచ్చే నెల 1వ తేదీ నుండి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు.గత ఐదేళ్ల పాలనలో జరిగిన భూ దోపిడీలు, ఆన్‌లైన్ ట్యాంపరింగ్‌లు, రికార్డుల తారుమారులాంటి సమస్యల ను గ్రామాల్లోకి వచ్చే అధికారులకు ప్రజలు తెలియజేయాలని. గ్రామాల్లోనే సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ప్రయత్నిస్తారని తెలిపారు. వీఆర్వో నుండి కలెక్టర్ వరకు అధికారులందరూ గ్రామాల్లోనే ఉండి బాధితుల నుండి విన్నపాలు స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు జయ ప్రదం చేయాలన్నారు. రాబోయే ఐదేళ్లలో రెవెన్యూ సమస్యలన్నీ పరిష్కరించి మంచి పేరు తెచ్చుకునేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

## ప్రజలనుండి వచ్చిన వినతుల్లో కొన్ని..

ఎన్నికలకు ముందు మదనపల్లిలో తమ భూమిని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు ఆక్రమించి అక్రమంగా ఇల్లు కట్టారని, అక్కడికి వెళ్లి అడిగితే చంపుతామని బెదిరించడంతో అన్నమయ్య జిల్లా రాయచోటి జేసీకి ఫిర్యాదు చేశామని, తరువాత మదనపల్లి సబ్ కలెక్టర్‌కు స్పందనలో అర్జీ ఇచ్చామని,ఈ భూఆక్రమణ పై విచారించి భూమిని కబ్జా చేసిన వారిపై, కబ్జాకు సహకరించిన తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్వేటి నగరం మజరా సుద్ద గుంట గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ జి.మురళి గ్రీవెన్స్‌లో వాపోయాడు.

పశ్చిమగోదావరి జిల్లా విప్పారు గ్రామానికి చెందిన గుడిమెట్ల కోటయ్యకు చెందిన వ్యవసాయ భూమిని దేవాదాయ శాఖ బ్లాక్‌లో పెట్టడంతో రిజిస్ట్రేషన్ కావడంలేదని,ఈ సమస్యను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకురాగా ఎండోమెంట్ కమిషనర్‌కు ఫోన్ చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌కు 31 సేవల ద్వారా ఓ బ్యాంకు ఖాతాకు వచ్చిన వందల కోట్ల నిధులు అలాగే బ్యాంకులో ఉన్నాయని. దాన్ని పీడీ ఖాతాకు మళ్లించి గ్రామాలో అభివృద్ధి పనులకు ఆ దబ్బులను వినియోగించాలని గుంటూరుకు చెందిన ఒక వ్యక్తి గ్రీవెన్స్‌లో నేతలకు వినతిని అందించాడు

బీ రూపశ్రీ అనే యువతి ఇచ్చిన వినతి పత్రంలో.. తాను ఎంబీఏ చదవాలనే కోరికతో ఐ సెట్ పరీక్ష రాస్తే 8,239 ర్యాంక్ వచ్చిందని, విజయవాడలోని పీబీ సిద్ధార్థ కాలేజీలో సీటు వచ్చిందని.. కాలేజీ వారు సీటు కోసం రూ.80,000 వేలు ఫీజు అడుగుతున్నారని తెలిపింది. డైవర్‌గా పనిచేస్తున్న తన తండ్రి అంత డబ్బు కట్టలేక చదువు ఆపేయమని చెప్పాడని ఆవేదన వ్యక్తం చేసింది. తనకు చదువుకోవాలని ఉందని, శారీరక అంగవైకల్యంతో బాధపడుతున్న తనచదువుకు సాయం చేయాలని మంత్రిని ఆమె అభ్యర్థించారు. వెంటనే మంత్రి ఆమెకు రూ.20,000 ఆర్థిక సాయం చేశారు.

గిద్దలూరుకు చెందిన ఓ వృద్ధుడు తన భూ సమస్యపై మంత్రికి మొరపెట్టుకోగా.. మంత్రి వెంటనే స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డికి ఫోన్ చేసి సమస్యను వివరించారు. బాధితుడి సమస్యను తెలియపరిచి సమస్యను పరిష్కరించాలని కోరారు.

అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం మాసాపేట గ్రామంలోని తన భూమి అన్యాక్రాంతం అయ్యిందని.. దానిపై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలంటూ పట్టణంలోని పాత రాయచోటికి చెందిన షేక్ సయ్యద్ బాష మంత్రికి విన్నవించుకున్నారు. దీనిపై స్పందించిన మంత్రి భూ సమస్యను పరిష్కరించి న్యాయం చేస్తామని బాషకు హామీ ఇచ్చారు.

గత 20సంవత్సరాలుగా సంఘమిత్రలుగా పని చేస్తున్న తమని.. కింది స్థాయిలో నాయకులు తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని.. వైసీపీకి అనుకూలంగా ఉన్నవారిని అలాగే ఉంచి తమను తొలగించేందుకు యత్నిస్తున్నారని కుప్పం నియోజకవర్గం గుడుపల్లె మండలానికి చెందిన సంఘమిత్రలు నేతల ముందు వాపోయారు. తమను తొలగిస్తే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని దయచేసి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు అభ్యర్థించారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజానగరంలోని జీఎస్ఎల్ మెడికల్ కాలేజీలో ఎమ్‌డి జనరల్ మెడిసిన్ చదివిన తన కూతురు దొమ్మేటి తేజశ్రీకి గత ప్రభుత్వంలో ఫీజు రియింబర్స్‌మెంట్ రాలేదని.. తన కూతురు చదువుకోసం అప్పులుచేయాల్సివచ్చిందని..తనకు ఎటువంటి స్థిరాస్తులు లేవని..దయ ఉంచి తన కూతురుకు ఫీజు రీయింబర్స్ మెంట్ వచ్చేలా చూడాలని తేజశ్రీ తండ్రి రామోహనరావు గ్రీవెన్స్‌లో అభ్యర్థించాడు.

2013లో రిటైరయిన తనకు రావాల్సిన సెటిల్ మెంట్ బకాయిలు, ఇంక్రిమెంట్ బకాయిలు ఇంకా ఇవ్వలేదని... కాకినాడ డిపోకు వెళ్లి మేనేజర్‌ను ఎన్ని సార్లు అడిగినా పట్టించుకోవడంలేదని, దయ చేసి తనకు రావాల్సిన బకాయిలను ఇప్పించాలని రాజమండ్రికి చెందిన సూర్యచంద్రరావు అభ్యర్థించాడు.

పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు మండలం గాదెవారిపాలెం గ్రామానికి చెందిన గాదె సూర్యనారాయణ విజ్ఞప్తి చేస్తూ.. తాను టీడీపీ కోసం పని చేస్తున్నానని, తనను వైసీపీలోకి మారమంటే మారకపోవడంతో తనకు రావాల్సిన వర్క్ బిల్లులు అడ్డుకున్నారన్నారు. తనపై అక్రమ కేసులు పెట్టి వేధించారని, తన భూమిలో అక్రమంగా మట్టిని తవ్వేశారని తెలిపాడు. తన భూమిలో అక్రమ మట్టి తవ్వకాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకుని, తనకు రావాల్సిన బిల్లుల డబ్బులను ఇప్పించబాలని కోరాడు.





## నేడు విశాఖలో మంత్రి నారాయణ పర్యటన

అమరావతి(చైతన్యరథం): మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ మంగళవారం విశాఖలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా జీవీఎంసీ, వీఎంఆర్డీఏ అధికారులతో సమావేశమై అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షిస్తారు. తొలుత ఉదయం 7.30 కి కాపులుప్పాడలో చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్‌ను మంత్రి నారాయణ పరిశీలిస్తారు. అనంతరం 9 నుంచి 11 గంటల వరకూ వీఎంఆర్డీఏ, వీకే-పీసీఆర్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో చర్చిస్తారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటలవరకూ గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3.30 నుంచి 4.30 వరకూ స్థానిక ఎంపీ, ఎంఎల్ఏలతో సమావేశమవుతారు.

## వైసీపీకి ఏలూరు మేయర్ రాజీనామా


### నేడు టీడీపీలో చేరిక

ఏలూరు: ఏలూరులో వైసీపీకి మరో దెబ్బ తగిలింది. నగర మేయర్ నూర్జహాన్, ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు టీడీపీలో చేరేందుకు రంగం సిద్ధమైంది. ఈ నెల 27న ఉండవల్లిలో సీఎం చంద్రబాబు సమక్షంలో వీరు టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే బడేటి చంటితో సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తోంది. అలాగే నగర పాలక సంస్థకు చెందిన 30 మంది వైసీపీ కార్పొరేటర్లు కూడా టీడీపీలో చేరేందుకు సిద్ధమయినట్లు సమాచారం. పసుపు కండువా కప్పుకునే విషయమై ఇప్పటికే కార్పొరేటర్లు కూడా ఎమ్మెల్యేతో మాట్లాడారు. కాగా, మేయర్‌తో పాటు కార్పొరేటర్లు టీడీపీ తీర్థం పుచ్చుకుంటే ఏలూరు నగర పాలక సంస్థ టీడీపీ వశం అవుతుంది. కాగా, మేయర్ భర్త ఎస్ఎంఆర్ పెదబాబు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ సమర్థత కలిగిన నేతలు అని కొనియాడారు. వారి సారథ్యంలో ఎమ్మెల్యే చంటి ఆధ్వర్యంలో నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తామని చెప్పుకొచ్చారు. ఏలూరుకు చెందిన మాజీ ఉపముఖ్యమంత్రి, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని ఇటీవలే వైసీపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మేయర్ దంపతులు రాజీనామాతో వైసీపీకి పెద్ద దెబ్బ తగిలినట్లయింది.



## కృష్ణుడి కటాక్షం సదా రాష్ట్రంపై ఉండాలి

**ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృష్ణాష్టమి శుభాకాంక్షలు**



అమరావతి(చైతన్యరథం): శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ శ్రీకృష్ణ భగవానుడు అన్ని కుటుంబాలను ఆనందంతో, ఆరోగ్యంతో, ఐశ్వర్యంతో ఆశీర్వదించాలని మనసారా కోరుకుంటున్నానన్నారు. గీతాసారంతో జీవితసారం చెప్పిన శ్రీకృష్ణ పరమాత్ముడిని స్మరించుకోవడం అంటే మన కర్తవ్యాన్ని మనం గుర్తుచేసుకుని ముందుకు సాగడమే అన్నారు. ఏ విషయంలో అయినా మనకు స్ఫూర్తినిచ్చే శ్రీ కృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి అంశంలో మనం విజయం సాధించవచ్చునన్నారు. కృష్ణాష్టమి సందర్భంగా ఆ నీలమేఘశ్యాముని కృపాకటాక్షాలు రాష్ట్రంపై సదా ఉండాలని కోరుకుంటున్నానన్నారు.

## నందగోపాలుని ఆశీస్సులతో ఆనందమయ జీవితం

**ప్రజలకు మంత్రి లోకేష్ కృష్ణాష్టమి శుభాకాంక్షలు**



అమరావతి(చైతన్యరథం): శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మంచిని కాపాడటానికి, చెడును అంతమొందించటానికి శ్రీకృష్ణ పరమాత్ముడు అవతరించారన్నారు. చిన్ని కృష్ణుని జన్మాష్టమి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు. దైవమై రక్షిస్తూ, గురువులా నేర్పిస్తూ, స్నేహితుడై వెన్నంటి నిలుస్తున్న నందగోపాలుని ఆశీస్సులతో ప్రజలంతా ఆనందమయ జీవితం గడపాలని ప్రార్థిస్తున్నానని ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు.

## ప్రజలకు అందుబాటులో ఇసుక వివరాలు

**- గనులు, అబ్కారీశాఖ ముఖ్య కార్యదర్శి మీనా**

విజయవాడ(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలమేరకు రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ఇసుక వివరాలను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంచాలని నిర్ణయించామని గనులు, అబ్కారీశాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. రాష్ట్రంలో 62 స్టాక్‌యార్డుల ద్వారా వినియోగదారులకు ఇసుక సరఫరా అవుతుండగా, జూలై 8 నుండి ఈ నెల 26వ తేదీ (సోమవారం) వరకు 21,47,883 మెట్రిక్ టన్నుల ఇసుక కొనుగోలు దారులకు చేరిందన్నారు. సీఎం సూచనల మేరకు బుకింగ్ కేంద్రాలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని వివరించారు. సోమవారం 22,114 మెట్రిక్ టన్నుల మేర 1,748 బుకింగ్‌లు జరిగాయన్నారు. రాష్ట్రంలో ఇసుక ముగింపు నిల్వ 16,63,263 మెట్రిక్ టన్నులుగా ఉందన్నారు.

## అంత్యక్రియలకు వెళ్లొస్తూ అనంత లోకాలకు!

**రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి**

కడప: కడప జిల్లాలో సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందారు. చింతకొమ్మదిన్నె మండల పరిధిలో గువ్వలచెరువు ఘాట్ రోడ్డులో కారు-కంటైనర్ ఢీకొని ఐదుగురు మృతి చెందారు. ఈ ప్రమాదంలో కారులో ఉన్న నలుగురితో పాటు కంటైనర్ డ్రైవర్ మృతి చెందారు. కారులోని వ్యక్తులు తమ బంధువు అంత్యక్రియలకు వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కారులోని వ్యక్తుల స్వస్థలం చక్రాయపేట మండలం కొన్నేపల్లి గ్రామంగా గుర్తించారు. కంటైనర్ డ్రైవర్ వివరాలు తెలియాల్సి ఉంది.

# దేవాలయాల అభివృద్ధికి, బ్రాహ్మణ సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**- దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

అమరావతి(చైతన్యరథం): దేవాలయాల అభివృద్ధికి, బ్రాహ్మణ సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన దేవాదాయశాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయాల పటిష్టత కోసం తాము అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తూచా తప్పక అమలు చేయడంతోపాటు బ్రాహ్మణ అభివృద్ధి, సంక్షేమానికి అనేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. పండుగలు, ముఖ్య దినాల్లో భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండేలా చర్యలు తీసుకుంటాం. దేవాలయాల ఆస్తులు పరిరక్షించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. భగవంతుని సేవలో తరించే అర్చకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో వ్యవస్థలపై దాడులతో పాటు సనాతనధర్మంపై దాడి జరిగిందని తెలిపారు.



మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో జరిగే సమీక్షా సమావేశంలో చర్చించాల్సిన అంశాలు, పార్టీ మేనిఫెస్టో అమలుపై అధికారులతో ఈ సమావేశంలో మంత్రి ఆనం చర్చించారు. మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాల అమలు, వాటి పరిస్థితిపై సమీక్షించారు. ఈ సమావేశంలో దేవాదాయశాఖ కమిషనర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, బ్రాహ్మణ సాధికార కమిటీ కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వంలో మేటి పూసపాటి రాజులు

**- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**



విజయనగరం: ఉత్తరాంధ్ర నాయకులు అందరినీ ఒకే వేదికపై తెచ్చిన ఘనత అశోక్ గజపతిరాజుదేనని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కొనియాడారు. దేశంలో ఎంతమంది రాజ కుటుంబీకులు ఉన్నా.. దాతృత్వంలో విజయనగరం పూసపాటి రాజులకు ఎవరూ సాటిరారని వ్యాఖ్యానించారు. కోటను కూడా దానంగా ఇచ్చిన ఘనత డా.పీవీజీ రాజుది అని గుర్తుచేశారు. డా. పీవీజీ రాజు శతజయంతి సందర్భంగా విజయనగరంలో సోమవారం రాత్రి జరిగిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

ఉత్తరాంధ్రలో మాన్సాస్ సంస్థ నుంచి లబ్ధి పొందని కుటుంబం ఒకటి కూడా ఉండదేమోనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. పీవీజీ అడుగుజాడల్లోనే ఆయన కుమారుడు అశోక్ గజపతిరాజు నడిచారని మెచ్చుకున్నారు. రాజకుటుంబం నుంచి వచ్చినప్పటికీ సామాన్యమైన జీవితం గడపడం స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. పదవీ ప్రమాణ స్వీకారంలో చేసిన ప్రమాణాలకు కట్టుబడి, తూ.చ.తప్పకుండా నిబంధనలు పాటించే ఏకైక వ్యక్తి అశోక్ గజపతి రాజు అని అన్నారు. తండ్రి పీవీజీ అడుగుల్లో నడుస్తున్న అశోక్ గజపతి జీవితం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. పీవీజీ ఔదార్యం భవిష్యత్ తరానికి తెలియాలని వ్యాఖ్యానించారు. వైసీపీ పాలకులు విద్యావ్యవస్థనే కాకుండా అధ్యాత్మిక చింతన కూడా సర్వనాశనం చేశారని అన్నారు. నేటి తరంతో పాటు భావితరాల బాగు కోసమే మాన్సాస్ సంస్థ పనిచేస్తోందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అశోక్ గజపతిరాజు, మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగానికి కట్టుబడిన పార్టీ బీజేపీ

**- రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి**



రాజమండ్రి: రాజ్యాంగానికి కట్టుబడి పనిచేసే పార్టీ బీజేపీ అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి అన్నారు. రాజమండ్రిలోని బీజేపీ కార్యాలయంలో ఎంపీ పురందరేశ్వరి ఆధ్వ ర్యంలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి,బీజేపీ సీనియర్ నాయకుడు సోము వీర్రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా పురందరేశ్వరి మాట్లాడుతూ.. 2014లో నిర్వహిం చిన సభ్యత్వ నమోదులో మొదటిసారిగా ఆన్‌లైన్ విధానం ప్రవేశ పెట్టామన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, బీజేపీ దేశానికి సేవ చేసే అంశాల గురించి అప్పట్లో ప్రజలకు వివరించామన్నారు. చైనా కమ్యూనిస్టు పార్టీ తొమ్మిది కోట్ల మంది సభ్యు లతో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిం దని పురందేశ్వరి పేర్కొన్నారు. 2014లో భారతీయ జనతాపార్టీ 11 కోట్ల మంది కొత్త సభ్యులు నమోదు చేసి ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించిం దని పురందేశ్వరి తెలిపారు. ఎలాంటి అవినీతి మర కలేకుండా ప్రజాహితంగా తమపార్టీ పనిచేస్తోంద న్నారు. భారత దేశంలో ఈ రోజుకి సభ్యుల సంఖ్య 18కోట్ల వరకూ ఉందని పురందేశ్వరి తెలిపారు. 1980వ సంవత్సరంలో ఇద్దరు పార్లమెంట్ సభ్యులతో మొదలైన బీజేపీ ప్రస్థానం, నేడు 240 మంది పార్లమెంట్ సభ్యులను గెలిపించుకునే స్థాయికి వెళ్లిం దని పురందేశ్వరి పేర్కొన్నారు. ప్రతిపక్ష ఇండియా కూటమి దుష్ప్రచారాన్ని ప్రజల్లోకి విస్తృంగా తీసుకెళ్లటం వల్ల ఇటీవలి ఎన్ని కల్లో కొంతమేర సీట్లు తగ్గాయన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారం లోకి తీసుకొస్తే రాజ్యాంగాన్ని రద్దుచేస్తారని, చర్చిల్ని, మసీదుల్ని కూల్చేస్తారని, రిజ ర్వేషన్లు తీసివేస్తారని కావాలని దుష్ప్రచారం చేశారన్నారు. అందువల్లనే ఎన్నికల్లో సీట్లు తగ్గాయన్నారు. రాజ్యాంగానికి కట్టు బడి పని చేసే పార్టీ భారతీయ జనతా పార్టీ అని పురందేశ్వరి స్పష్టం చేశారు.

# పిచ్చుకలంకకు పర్యాటక శోభ

- పర్యాటకులను ఆకర్షించేలా టూరిజం అభివృద్ధి
- ఒబెరాయ్ ప్రతినిధులతో మంత్రి దుర్గేష్ చర్చ







ఆత్రేయపురం (చైతన్య రథం): సహజసిద్ధ పక్ర్రుతి రమణీయత ప్రాంతంగా విరాజిల్లుతున్న పిచ్చుకలంకకు పర్యాటక శోభనిచ్చేలా అడుగులు వేస్తున్నామని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. సోమవారం ఆత్రేయపురం మండలం పిచ్చుకలంకలో పర్యాటకరంగ అభివృద్ధిపై ఒబెరాయ్ ప్రతినిధులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఓబెరాయ్ హెూటల్స్ ప్రతినిధులు పిచ్చుకలంక గ్రామాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారన్నారు. కొద్దిరోజుల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఒబెరాయ్ ప్రతినిధులు.. పిచ్చుకలంక పర్యాటక అభివృద్ధిపై చర్చించారన్నారు. ఇప్పటికే గండికోట, తిరుపతి, విశాఖపట్నం ప్రాంతాల్లో రిసార్టుల నిర్మాణంతో ఏపీ పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములయ్యేందుకు సీఎంతో చర్చించారన్నారు. అలాగే, రాజమండ్రి వద్ద పిచ్చుకలంకలో పర్యాటకులను ఆకర్షించేలా ప్రకృతి సంపద ఉందని, ఈ ప్రాంతాన్నీ పరిగణనలోకి తీసుకోవాలని ఒబెరాయ్ ప్రతినిధుల బృందానికి అప్పుడే సూచించానని, ఈమేరకు ప్రతినిధి బృందం నేడు పిచ్చుకల్లంక గ్రామాన్ని సందర్శించినట్లు మంత్రి వివరించారు. కార్యక్రమంలో బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందం, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్యచౌదరి, ఒబెరాయ్ హెూటల్స్ ప్రతినిధులు ఆర్ శంకర్, నవీన్ గోస్వామి, మాలూన్ తానేజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రాంతంలో పెద్దస్థాయిలో రిసార్టులు నిర్మించి టూరిజాన్ని అభివృద్ధి చేస్తే ఉభయగోదావరి జిల్లాలోని దేవాలయాలకు వచ్చే యాత్రికులు అన్నవరం సత్యనారాయణ స్వామి, సామర్లకోట భీమేశ్వరస్వామి, ధవళేశ్వరంలో లక్ష్మిజనార్ధనస్వామి, అంతర్వేది, కోరుకొండలలో లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాలు టెంపుల్ టూరిజంగా ఉన్నాయని ఈ సందర్భంగా ప్రతినిధుల బృందానికి మంత్రి, ఎమ్మెల్యేలు, కలెక్టర్ వివరించారు. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో పర్యావరణానికి హితమైన ఎకో టూరిజం, రాజమహేంద్రవరంలో గోదావరితీరం, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కేరళను తలపించే విధంగా ప్రకృతి అందాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. కేవలం టెంపుల్ టూరిజానికే పరిమితం కాకుండా పర్యాటకులను ఆకర్షించేలా టూరిజాన్ని అభివృద్ధి చేయవచ్చన్నారు. ఈ ప్రాంతాన్ని సందర్శించే పర్యాటకులు కేవలం ఒక్కరోజు మాత్రమే కాకుండా రెండు మూడు రోజులు ఉండేలా గోదావరి జిల్లాలోని అన్ని ప్రాంతాలనూ పర్యాటక అభివృద్ధి దిశగా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి దుర్గేష్ వివరించారు. కడియం నర్సరీ ఆసియాలోనే ద్వితీయస్థానాన్ని ఏర్పరచుకుందని, దాన్ని అభివృద్ధి చేసేదిశగా కెనాల్ బోట్ షికార్ ఏర్పాటు దిశగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ ప్రాంతంలో పర్యాటక రంగ అభివృద్ధికి ఒబెరాయ్ సంస్థ భాగస్వాములవుతారని, వారికి ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, పర్యాటక మంత్రిగా తాను అన్ని విధాల సంపూర్ణ సహకారాన్ని అందించడం జరుగుతుందని దుర్గేష్ వివరించారు. కార్యక్రమంలో పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు వి. స్వామినాయుడు, జిల్లా పర్యాటక అభివృద్ధికారి పి వెంకటాచలం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీఎస్‌వివి సత్యనారాయణ, స్థానిక నాయకులు బందారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

---

## పెట్టుబడులు, పరిశ్రమలపై
# సీఎం చంద్రబాబు ఫోకస్



- సెప్టెంబర్ చివరికి టీడీఆర్ బాండ్ల నిగ్గు తేలుస్తాం
- మంత్రి నారాయణ స్పష్టీకరణ

తిరుమల(చైతన్యరథం): రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చేందుకు సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి నారాయణ అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలంటే పరిశ్రమలు రావాలన్నారు. తిరుమల శ్రీవారిని సోమవారం మంత్రి నారాయణ దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో నారాయణ మాట్లాడారు. యువతకు ఉద్యోగావకాశాలు కలగాలంటే పరిశ్రమలు రావాలని చెప్పారు. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలను తీసుకొచ్చే పనిలో సీఎం చంద్రబాబు ఉన్నారని తెలిపారు. రెండు నెలల్లోనే 100 అన్న క్యాంటీన్లు ప్రారంభించినట్లు వివరించారు. సెప్టెంబర్ 13న మరో 75 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తామని చెప్పారు.

అనంతరం తిరుపతిలోని తుడా కార్యాలయంలో మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మౌర్య, తుడా వైస్ చైర్మన్ వెంకటనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు. తరువాత ఆయన మీడియాతో మాట్లాడుతూ టీడీఆర్ బాండ్ల అక్రమాలపై విచారణకు కమిటీ వేశామని వెల్లడించారు. సెప్టెంబరు చివరినాటికి టీడీఆర్ బాండ్ల అక్రమాల నిగ్గు తేలుస్తామని స్పష్టం చేశారు. కమిటీ నివేదిక వచ్చాక తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు. తిరుపతి మాస్టర్ ప్లాన్‌లో భాగంగా 14రోడ్లు నిర్మించేందుకు రూ.2,500కోట్ల మేర మున్సిపల్ అధికారులు టీడీఆర్ బాండ్లు జారీ చేయగా, అందులో వైసీపీ నేతలు భారీగా అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపణలు రావడం తెలిసిందే. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ టీడీఆర్ బాండ్ల జారీపై ఆరోపణలు ఉన్నాయి. కాగా టీడీఆర్ బాండ్లలో వేల కోట్ల రూపాయలు పక్కదారి పట్టాయని, వైసీపీ పాలనలో అవినీతిని కొత్త పుంతలు తొక్కించారని మంత్రి నారాయణ విమర్శించారు. ఇక, పురపాలక శాఖలోని సమస్యలను 6 నెలల్లో పరిష్కరిస్తామని చెప్పారు.

---

# 'సినర్జిన్' మృతులకు రూ.1 కోటి చొప్పున పరిహారం

- ప్రమాదంపై వైసీపీ నేతల రాజకీయం
- తక్షణమే స్పందించిన సీఎం చంద్రబాబు
- హుటాహుటీన వచ్చి బాధితులను ఓదార్చి, భరోసా ఇచ్చిన ముఖ్యమంత్రి
- మీడియాతో హెూంమంత్రి అనిత



విశాఖపట్నం(చైతన్యరథం): పరవాడ సినర్జిన్ కంపెనీ బాధితులకు రూ.1 కోటి చొప్పున పరిహారం అందజేస్తున్నామని హెూంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రమాదంలో చనిపోయిన ముగ్గురు కార్మికులకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు పరిహారం అందచేశామన్నారు. అనకాపల్లి జిల్లాలో ఇటీవల జరిగిన రెండు ప్రమాదాల్లో చనిపోయిన కుటుంబాలను, క్షతగాత్రులను కూటమి ప్రభుత్వం తక్షణం అదుకున్నదన్నారు. వైసీపీ నేతలు కార్మికుల కుటుంబాలను అడ్డంపెట్టుకొని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఘటన జరిగిన కొన్ని గంటల్లోనే సీఎం చంద్రబాబు విశాఖ వచ్చి బాధితులను పరామర్శించి ధైర్యం, భరోసా కల్పించారన్నారు. రెండు ఘటనలపై హెూం మంత్రిగా తాను ఇక్కడే ఉండి పర్యవేక్షించినట్లు అనిత వెల్లడించారు. కాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు.. అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మా కంపెనీలో ప్రమాద మృతులకు ఎలాగైతే పరిహారం చెల్లించారో.. అలాగే పరవాడ ఫార్మాసిటీలోని సినర్జిన్ కంపెనీ ప్రమాదంలో మృతులకు కూడా పరిహారం చెల్లించాలని యాజమాన్యంతో హెూంమంత్రి అనిత మాట్లాడారు. ఈ క్రమంలో పరవాడ సినర్జిన్ ఫార్మాలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున పరిహారం చెల్లించేందుకు అంగీకారం తెలిపారు.

### రూ.1 కోటి పరిహారం అందజేత

అనకాపల్లి జిల్లా పరవాడ జవహర్ లాల్ నెహ్రూ ఫార్మా సిటీలోని ఫార్మాసిటీలోని సినర్జిన్ యాక్టివ్ ఇన్‌గ్రేడియంట్స్ సంస్థ, యూనిట్-3లో జరిగిన ప్రమాదంలో చనిపోయిన వారికి ప్రభుత్వం పరిహారాన్ని అందజేసింది. ఈ ఘటనలో చనిపోయిన ముగ్గురు కార్మికుల కుటుంబాలకు రూ.1 కోటి చొప్పున ప్రభుత్వం ద్వారా పరిహారం అందజేశారు. ఈనె 23వ తేదీ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నలుగురిలో ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.నాటి ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ విజయనగరం జిల్లాకు చెందిన ఉద్యోగి సోమవారం ఉదయం ప్రాణాలు కోల్పోయాడు. తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న మరో కార్మికుడి ప్రాణాలు కాపాడేందుకు వైద్యులు శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. పరిహారం అందజేత, ప్రస్తుతం బాధితుడికి అందుతున్న వైద్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఈ ప్రమాదంలో గాయపడి ఇండస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులలో ముగ్గురు కార్మికులు జార్ఖండ్ వాసులు కాగా, ఒకరు విజయనగరం జిల్లాకు చెందినవారిగా గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ తెలిపారు. వీరిలో జార్ఖండ్‌కు చెందిన రోయ అంగిరియా(22), లాల్ సింగ్(21) ఇప్పటికే మృతిచెందగా, మృతుల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి కోటి రూపాయల చొప్పున పరిహారం అందించినట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. సోమవారం విజయనగరం జిల్లా వాసి కె.సూర్య నారాయణ(35) ఇండస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కలెక్టర్ ప్రకటించారు. సూర్యనారాయణ కుటుంబ సభ్యులకు కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెక్కును అందించినట్టు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు.

# ప్రతి మహిళ ఆర్థిక స్వావలంబన సాధించాలి

◆ మంత్రి నారా లోకేష్ ఆకాంక్ష

◆ కుట్టుమిషన్లు, సర్టిఫికెట్ల పంపిణీ

మంగళగిరి (చైతన్యరథం): ప్రతి మహిళా ఆర్థిక స్వావలంబన సాధించాలనేది మంత్రి నారా లోకేష్ లక్ష్యమని మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళాధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి అన్నారు. మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజి శాఖల మంత్రి నారా లోకేష్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మంగళగిరి టౌన్, మంగళగిరి రూరల్‌లో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 100 మంది మహిళలకు సోమవారం ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. 62వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 100 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా




మంత్రి నారా లోకేష్‌కు లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నారా లోకేష్‌కు ఎంతో రుణపడి ఉంటామని పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతీ మహిళ ఆర్థిక స్వావలంబన సాధించేలా చేసి లక్షాధికారిగా చేయడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమన్నారు. అందుకే స్త్రీశక్తిని ఏర్పాటు చేసి నియోజకవర్గ మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందిస్తున్నారని పేర్కొన్నారు. మహిళా సంక్షేమం, భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వైసీపీ పాలనలో మహిళలతోపాటు రాష్ట్రానికి భవిష్యత్తు లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి వింజమూరి ఆశాబాల, పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఊట్ల దుర్గా మల్లేశ్వరి, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు గడ్డిపాటి అపర్ణ, పట్టణ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి వాసా పద్మ, మండల తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి అప్పల శాంతి, నియోజకవర్గ తెలుగు మహిళా అధికార ప్రతినిధి యలమంచిలి పద్మజ, నియోజకవర్గ అంగన్వాడీ సెల్ కార్యదర్శి దివిలక్ష్మి, పట్టణ తెలుగు మహిళా కార్యదర్శి ఉడతా లావణ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవలందించిన కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు

మండపేట (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీకి సంబంధించిన మన టీడీపీ యాప్‌లో ఉత్సాహంగా పని చేసి ర్యాంకులు సాధించిన వారికి గుర్తింపు లభించింది. అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గానికి చెందిన పలువురికి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ అభినందిస్తూ పంపిన ప్రశంసా పత్రాలను సోమవారం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు అందజేశారు. ప్రశంసా పత్రాలను అందుకున్న మందపల్లి చంద్రశేఖర్, కొవ్వూరి ఆదిరెడ్డి, కొవ్వూరి కృష్ణారెడ్డి, సంతోష్ రెడ్డి, కొడిచిన అప్పారావు, గుణ్ణం జయరాం, పర్వతిన మనిదీప్‌ను ఎమ్మెల్యే వేగుళ్ల అభినందించారు.

## ఎమ్మెల్సీ అనంతబాబును వెంటనే అరెస్ట్ చేయాలి

◆ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



అమరావతి (చైతన్యరథం): వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు మహిళలను వేధించడం, మహిళా ఉద్యోగులను లైంగికంగా ఇబ్బందులకు గురిచేయడం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తీవ్రంగా ఖండించారు. అమరావతిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, అనంతబాబు మరొక 12 మంది అనుచరులతో ఏజెన్సీలో చేస్తున్న దుర్మార్గాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. మహిళా ఉద్యోగులను తీవ్రంగా ఇబ్బందులు గురిచేస్తున్నాడని, 12 మంది అనుచరులతో ఏజెన్సీలో దోపిడీలకు పాల్పడుతున్నాడని ఆయన ఆరోపించారు. గతంలో కాకినాడలో దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను అతి కిరాతకంగా హత్య చేసి డోర్ డెలివరీ చేశాడని మండిపడ్డారు. అనంతబాబుకు ఒక మహిళతో ఉన్న వివాహేతర సంబంధాన్ని సుబ్రహ్మణ్యం బయటపెడతాడన్న కక్షతో కిరాతంగా చంపి డోర్ డెలివరీ చేసిన అనంతబాబుపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన డీజీపీకి పంపిన లేఖలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శలు చేయడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తున్నారని ఆయన తెలిపారు.

### గండి పూడ్చివేతను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట (చైతన్యరథం): ఇటీవల కురిసిన వర్షాలకు వత్సవాయి మండలం పోలంపల్లిలో మున్నేరు డ్యాం వద్ద వేసిన ఇసుక కట్టలు తెగిపోయి మున్నేరు నీరు అంతా కాలవకు ఎక్కకుండా నీరు మొత్తం ఏటి ద్వారా సముద్రానికి వెళ్లిపోతున్నాయి. మున్నేరు డ్యామ్ కింద ఉన్న పంట పొలాలకు సరిగా నీరు అందకపోవడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. మున్నేరు నీరు పోలంపల్లి డ్యాములో నిలిచి ఉండేలా చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్యను స్థానిక రైతులు కోరారు. అధికారులతో మాట్లాడిన సమస్య పరిష్కరించేందుకు చర్యలు ప్రారంభించారు. అందులో భాగంగా సోమవారం గండి పూడ్చే పనులను రైతులు,అధికారులు, నాయకులతో కలిసి తాతయ్య దగ్గరుండి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల నీటి హక్కుల కోసం పోరాడుతున్న ఆళ్ళ

◆ కొనియాడిన ఎమ్మెల్యే యార్లగడ్డ

గన్నవరం (చైతన్యరథం): రాష్ట్ర రైతుల సాగునీటి హక్కులు సాధించేందుకు సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు పోరాటం చేస్తున్నారని గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కితాబిచ్చారు. జాతీయ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు జన్మదిన వేడుకలను గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ 'ఆళ్ళ' తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర నాయకులు, గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు యార్లగడ్డ సమక్షంలో ఆళ్ళను దుశ్శాలువతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఇదే విషయమై యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... రాష్ట్ర విభజన అనంతరం ఏర్పడిన రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ సభ్యునిగా పనిచేసిన ఆళ్ళకు సాగునీటి రంగంపై మంచి పట్టు ఉందని పదవిలో ఉన్నా, లేకున్నా కృష్ణా, గోదావరి జలాల హక్కులకోసం తన గళం వినిపిస్తున్నట్లు తెలిపారు. ఇదే కాకుండా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా



చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నీరు - చెట్టు ఫిర్యాదుల విభాగం బాధ్యులుగా ఆళ్ళ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బాధిత రైతులను సమన్వయపర్చి గత ప్రభుత్వంపై 9331 రిట్ పిటిషన్లు వేయించి రూ.968 కోట్లు ఎన్డీయే ప్రభుత్వం వచ్చేనాటికి రైతులకు ఇప్పించటానికి విశేషంగా కృషి చేశారన్నారు. అట్లాగే గత శాసనసభ ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గ టీడీపీ పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్‌గా, ప్రధాన ఎన్నికల ఏజెంటుగా పనిచేసి నా విజయానికి తన వంతు కృషి చేశారని అభినందించారు.

## లొల్ల లాకుల ఆధునీకరణపై దృష్టిసారించండి

◆ కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే బండారు

ధవళేశ్వరం (చైతన్యరథం): ఆనకట్ట పరిధిలో బొబ్బర్లంక వంతెనపై ఉన్న రహదారి పూర్తిగా పాడైపోయిందని, ఆ రహదారిని కలెక్టర్ నిధులతో అభివృద్ధి చేయాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్‌ను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కోరారు. అలాగే లొల్లలాకులు శిథిలావస్థకు గురైన అంశాన్ని కలెక్టర్‌కు ఆయన వివరించారు. కోనసీమ రైతుల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని లొల్ల లాకుల అధునీకరణను వెంటనే చేపట్టాలని గత శాసనసభలో సభ దృష్టికి శాసనసభ్యులు తీసుకువెళ్లిన సంగతి తెలిసిందే. సోమవారం లొల్ల లాకుల దుస్థితిని కలెక్టర్‌కు ఎమ్మెల్యే దగ్గరుండి చూపించారు. సుమారు రూ.75 కోట్ల అంచనా విలువతో ఈ లాకుల పునర్నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. లాకుల నిర్మాణం జరిగి 137 సంవత్సరాలు పూర్తయిపోవడంతో దాదాపు శిథిలావస్థకు చేరుకున్నాయని అన్నారు. మూడు ప్రధాన కాలువల ద్వారా రెండు లక్షల ఎకరాలకు సాగునీరు కోనసీమలోని ఐదు నియోజకవర్గాలకు ఈ లొల్ల లాకుల ద్వారానే అందుతుందని ఆయన కలెక్టర్‌కు వివరించారు. లొల్ల లాకులు, ర్యాలీ లాకులు ఆధునీకరణ అంశంపై దృష్టి సారించాలని కలెక్టర్



ఆర్ మహేష్ కుమార్‌ను శాసనసభ్యులు బండారు సత్యానందరావు కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ బండారు శ్రీనివాస్, ముదునూరి వెంకటరాజు (గబ్బర్‌సింగ్), కరుటూరి నరసింహారావు, ముళ్ళపూడి భాస్కరరావు, కాయల జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లాలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

### ముఖ్యఅతిధులుగా పాల్గొన్న టీడీపీ నేతలు

ఒంగోలు (చైతన్యరథం): శ్రీకృష్ణాష్టమి పండుగ సందర్భంగా సోమవారం ప్రకాశం జిల్లా, దర్శి నియోజకవర్గం, దర్శి పట్టణంలోని శ్రీవేణుగోపాలస్వామి అలయంలో ఘనంగా నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ, గొట్టిపాటి లక్ష్మీ, కడియాల లలిత్ సాగర్, దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు తదితరులు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి పండుగ సందర్భంగా ఆలయం వద్ద భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా వడ్డించారు. అనంతరం ఆలయ పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, బేళ్ల శ్రీనివాసులు, పరిటాల సురేష్, పలువురు టీడీపీ ముఖ్య నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# త్వరలో నందిగామ, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ల ఎన్నిక

### ◆విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ వెల్లడి

నందిగామ (చైతన్యరథం): ఎన్నికల అధికారులను కలిసి నందిగామ, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ల ఎన్నిక ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని కోరతామని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. నందిగామ పట్టణంలోని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయానికి టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్యతో కలిసి ఎంపి కేశినేని శివనాథ్ సోమవారం విచ్చేశారు. ఈ సందర్భంగా ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఇచ్చిన వినతి పత్రాలు స్వీకరించారు.

అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ నందిగామ, కొండపల్లి మునిసిపాలిటీల్లో చైర్మన్ల ఎన్నిక త్వరగా జరగాల్సిన అవసరం వుందన్నారు. ఇక్కడ అభివృద్ధి జరగాలంటే కౌన్సిల్‌లో జరిగిన తీర్మానం ఆమోదం పొందాల్సిన అవసరం వుందన్నారు. ఈ రెండు మున్సిపాలిటీల్లోని సమస్యలు, ఇబ్బందులు ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలో చైర్మన్‌ల ఎన్నిక ప్రక్రియ మొదలుపెట్టాలని కోరతామన్నారు. చైర్మన్‌ల ఎన్నిక ప్రక్రియ మొదలుకాగానే అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని స్పష్టం చేశారు.

సంస్థాగతంగా తెలుగుదేశం పార్టీ చాలా బలంగా వుందన్నారు. పార్టీ ఆదేశాల మేరకు మాత్రమే నాయకులు, కార్యకర్తలు నడుచుకుంటారన్నారు.




తెలుగుదేశం పార్టీకి నాయకులు, కార్యకర్తలే బలమన్నారు. కష్టపడిన నాయకులు, కార్యకర్తలు పదవులు ఆశించటంలో తప్పులేదన్నారు. సమర్థత, సామర్థ్యం వున్న నాయకులకే పార్టీ అవకాశమిస్తుందన్నారు. క్రమశిక్షణ గల నాయకులు, కార్యకర్తలు పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తారని చెప్పారు.

నందిగామలో ప్రధానంగా నెలకొన్న తాగునీటి సమస్య తీర్చేందుకు వేదాద్రి ఎత్తిపోతల పథకం అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అనారోగ్య కారణంగా విశాంత్రిలో వున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోలుకోగానే నందిగామ ప్రజలు తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందుల్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

#### 2027లో నేషనల్ గేమ్స్

రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధిపై చిత్తశుద్ధితో వుందని ఎంపి కేశినేని శివనాథ్ పాత్రికేయులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానమిచ్చారు. అందుకే సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో నేషనల్ గేమ్స్ నిర్వహించేందుకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు ఏ రాష్ట్రంలో జాతీయ క్రీడలు జరగలేదో ఆ రాష్ట్రంలో నిర్వహించాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు.

రాష్ట్రానికి 2027లో కానీ, 2028లో కానీ నేషనల్ గేమ్స్ తీసుకువచ్చి గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి వున్న ప్రతిభను వెలికితీసి, జాతీయ స్థాయిలో పతకాలు సాధించే విధంగా వారికి శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. అలాగే ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌లోని అసోసియేషన్స్ , క్లబ్స్ అన్నీ ఒక తాటిపైకి వచ్చి ఏకగ్రీవంగా ఒకే ప్యానెల్ నామినేషన్స్ దాఖలు చేయటం జరిగిందన్నారు. అందరూ రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. వచ్చే నెల 8న ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికల ఫలితాలు ప్రకటిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఏచూరి రాము, నందిగామ రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరస్వామి, చందర్లపాడు మండల పార్టీ అధ్యక్షులు మేకల సుధాకర్, సీనియర్ నాయకులు కోటా వీరబాబు, కాసర్ల లక్ష్మీనారాయణ, తోట నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు

### ◆ప.గో జిల్లా టీడీపీ అధ్యక్షుడు మంతెన రామరాజు వెల్లడి



భీమవరం (చైతన్యరథం): భీమవరం నియోజకవర్గం వీరవాసరం, భీమవరం మండల కమిటీల సమావేశం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప.గో. జిల్లా టీడీపీ అధ్యక్షుడు మంతెన రామరాజు మాట్లాడుతూ, గ్రామస్థాయి నుండి మండల, పట్టణ నియోజకవర్గ స్థాయి వరకు ఎన్డీయే కూటమి సమన్వయ కమిటీల ఏర్పాటుకు బీజేపీ, జనసేన, టీడీపీ అధిష్ఠాన నాయకులతో చర్చిస్తున్నామన్నారు. త్వరలోనే ఎన్డీయే కూటమి నియోజకవర్గ సమన్వయ కమిటీల నియామకాలు జరగనున్నాయని, పార్టీ పటిష్టత కోసం కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ, రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి కి ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నారని, గ్రామసభలు విజయవంతం కావడంతో పనికి ఉపాధి పథకాల అభివృద్ధికి నిధులు మంజూరు కానున్నాయని తెలిపారు. టీడీపీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ, ఎన్డీయే కూటమి నాయకత్వంలో ఎటువంటి విభేదాలు లేకుండా నాయకులు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు వెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ... వైఎస్ జగన్ రాక్షస పరిపాలన వల్ల రాష్ట్రం 20 ఏళ్లకు వెనుకబడిందని రాష్ట్ర అభివృద్ధిలో నాయకులు, కార్యకర్తలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజుని ఇరు మండలాల పార్టీల నాయకులు శాలువాలతో సత్కరించారు. ఈసమావేశంలో వీరవాసరం మండల టీడీపీ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్, వీరవల్లి శ్రీనివాస్, భీమవరం మండల టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు రేవు వెంకన్న, కౌరు పృథ్వీశంకర్, వీరవాసరం ఎంపీపీ వీరవల్లి దుర్గభవాని, మాజీ ఎంపీపీ బర్రి నెహ్రూ, జిల్లా అధికార ప్రతినిధి వీరవల్లి చంద్రశేఖర్, పట్టణ టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, గూడూరి సుబ్బారావు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపల్లి వెంకట్, కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల నాగబాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అడిదేల చిరంజీవి, మండల ఐటీడీపీ అధ్యక్షులు కదలి వాసు, బొడ్డు మోహన్, టీడీపీ నాయకులు మల్ల శ్రీరామమూర్తి, పాల రామచంద్రుడు, చింత కనకయ్య, బస్వాని పోతురాజు, కొల్లాటి గోవింద్, కౌరు భాస్కరరావు, మైగాపుల గంగారాం, ఆదిరెడ్డి గంగాధర్, మైగాపుల నాగభూషణం, అల్లూరి సుబ్రహ్మణ్యరాజు, వేగేసిన శ్రీనివాసరాజు, రెండు మండలాల గ్రామ పార్టీల అధ్యక్ష కార్యదర్శులు ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పండుగల పరమార్థం సేవను ప్రోత్సహించడమే: ఎమ్మెల్యే నసీర్

గుంటూరు (చైతన్యరథం): సమాజంలో పరస్పర సంబంధాలు మెరుగుపరుచుకుంటూ పదిమంది ప్రయోజనం కోసం పాటుపడాలనే సందేశమే పండగల పరమార్థమని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాల సందర్భంగా సోమవారం పాత గుంటూరులో పలుచోట్ల నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే నసీర్ పాల్గొన్నారు. ఈ ఉత్సవాల్లో ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక పూజలు చేశారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజలకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ కృష్ణుడి కృప మనందరిపై ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, మీరావలి, కూరాకుల ప్రభాకర్, కందుకూరి వెంకట్, చావల శీను, ఎల్లవల్లి వీర రాజు, అల్లం బాజీ, సుబ్బారావు, రియాజ్, మహంకాళి నరసింహారావు, కుర్ర పున్నారావు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్వరలో జగ్గంపేట, కిర్లంపూడిలో అన్న క్యాంటీన్ల ఏర్పాటు

### ◆కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్

జగ్గంపేట (చైతన్యరథం): త్వరలోనే జగ్గంపేట, కిర్లంపూడిలలో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ వ్యాఖ్యానించారు. సోమవారం స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రతి సోమవారం నిర్వహించే అన్న క్యాంటీన్ వద్ద పేదలకు జ్యోతుల నవీన్ భోజనం వడ్డించారు. అన్న క్యాంటీన్ కు ఈవారం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన మునిరెడ్డి ఆంజనేయులు కుమారుడు కాట్రావులపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షులు మునిరెడ్డి నాగేశ్వరరావు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం పేదల నోటి దగ్గర అన్నం లాగి అన్న క్యాంటీన్లు రద్దు చేసినందుకు నిరసనగా జగ్గంపేటలో గత రెండు సంవత్సరాలుగా అన్నా క్యాంటీన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం జగ్గంపేట, కిర్లంపూడిలలో అన్నా క్యాంటీన్ సెకండ్ ఫేజ్ లో ఏర్పాటు చేసేందుకు ఏర్పాటు చేస్తుందని, అందులో భాగంగా స్థల పరిశీలన కూడా చేశామని, ప్రభుత్వం అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో ఈ అన్నా క్యాంటీన్ కొనసాగుతుందని తెలిపారు. ఈ వారం కాట్రావులపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు మునిరెడ్డి నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో ఈ అన్న క్యాంటీన్లో పేదలకు అన్నదానం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం,కొత్త కొండబాబు, అడబాల వెంకటేశ్వరరావు, జాస్తి వసంత్, దేవరపల్లి మూర్తి, బచ్చుల సుధీర్, వేములకొండ జోగారావు, దాపర్తి సీతారామయ్య, కోడూరి రమేష్, ఎండి కాజా, సాంబత్తుల చంద్రశేఖర్, ఏజ్రా శాస్త్రి, హరి గోపాల్, నాగిరెడ్డి అనిల్,ప్రేమ స్వరూప్ బుజ్జి, తుమ్మల కిషోర్, వాన శెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# వైకాపా ప్రభుత్వంలో ఆయిల్ ఫెడ్ సంస్థ నిర్వీర్యం

### టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారునాయక్



విజయవాడ (చైతన్యరథం): గత ఐదేళ్ళ వైకాపా ప్రభుత్వంలో ఏపీ ఆయిల్ ఫెడ్‌లో అవకతవకలు, స్థలాల కబ్జా జరిగాయని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం దారు నాయక్ విమర్శించారు. సోమవారం ఆయన విజయవాడలో విలేకరులతో మాట్లాడుతూ, ఏపీ ఆయిల్ ఫెడ్‌కు చెందిన విలువైన భూములను సంరక్షించడంలో అధికారులు విఫలమయ్యారని మండిపడ్డారు. ఆయిల్ ఫెడ్ కీలక అధికారి వైసీపీ పెద్దలతో అంటకాగడంతో అన్ని వసతులున్న సంస్థ భూమిని అతి తక్కువ ధరకు లీజుకు ఇవ్వటం, విలువైన భూమిని వైకాపా నేత అనుచరులు కబ్జా చేసినా చూసీచూడనట్టు ఉన్నారన్నారు. అనంతపురంలో 22 ఎకరాల భూమిని అతి తక్కువ లీజుకు ఇచ్చి సంస్థ ఆదాయానికి గండికొట్టారని ఆయన ఆరోపించారు. అనంతపురంలో హైదరాబాద్ - బెంగుళూరు జాతీయ రహదారి పక్కన ఉన్న ఆయిల్‌ఫెడ్ భూముల్లో కార్యాలయాల భవనాలు , ఆరు గోదాములు ఉన్నాయని తెలిపారు. నాటి సీనియర్ వైకాపా మంత్రి ఈ భూమిని జగన్ బంధువులకు చెందిన ఎలక్ట్రికల్ కంపెనీకి తక్కువ ధరకు లీజుకు కట్టబెట్టారని అన్నారు. లీజుదారులు ఈ భూమిని సబ్ లీజుకిచ్చి ఎక్కువ మొత్తంలో సొమ్ము చేసుకున్నారని విమర్శించారు. వైకాపా ఎమ్మెల్యే అనుచరులతో ఏర్పడిన కమిటీ ఆయిల్ ఫెడ్ కార్మాగారం మరమ్మతుల పేరుతో వైకాపా ప్రభుత్వం 10 కోట్లు ఖర్చు చేసిందన్నారు. దాంట్లో కోట్లు స్వాహా చేసి మరమ్మతుల ఫలితం శూన్యమని ఎం.దారు నాయక్ అన్నారు.



ఉత్తర కొరియాకు మరో కొత్త ఆయుధం

## కిమ్ చేతికి 'సూసైడ్ డ్రోన్'

సియోల్: [illegible]

## బంగ్లాదేశ్‌లో మళ్లీ కల్లోలం

### ఘర్షణల్లో 50 మందికి గాయాలు



ఢాకా: హింసాత్మక ఆందోళనలతో [illegible]

[illegible]

## హెజ్‌బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు

టెల్ అవీవ్: [illegible]

## సూడాన్‌లో కూలిన డ్యామ్

### - 60 మంది దుర్మరణం



[illegible]

## బలూచిస్థాన్‌లో కాల్పులు..

### 38 మంది మృతి



[illegible]

## సునీతా విలియమ్స్‌కు అనారోగ్యం ముప్పు?



వాషింగ్టన్: [illegible]


# ఉచిత ఇసుక విధానం సులభతరం కోసం

# ఏఐ టెక్నాలజీ

ప్రతీ ఇసుక స్టాక్ యార్డును జీపీఎస్ డేటా పరిధిలోకి తీసుకొచ్చి మ్యాపింగ్ చేయడం.

ఏఐ టెక్నాలజీని ఉపయోగించి ఇసుక నిల్వలు ఎక్కడ ఉంటే అక్కడ వాటిని గుర్తించడం.





తద్వారా తక్షణమే ఆ ప్రాంతాన్ని గుర్తుంచి తనిఖీలు నిర్వహించేందుకు వీలు కల్పించడం.